క్లుప్తంగా

మహా రుద్రాభిషేకాన్ని విజయవంతం చేయాలి

హుజూర్‌నగర్ : పట్టణంలోని ఎన్‌ఎస్‌పీ క్యాంపులో 45 మంది నాగ సాధువులచే నిర్వహించబోయే మహా రుద్రాభిషేకం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వహణ కమిటీ సభ్యులు కోరారు. ఆదివారం స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ఏర్పాట్లపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో నిర్వహణ కమిటీ సభ్యులు గజ్జి ప్రభాకర్, ఓరుగంటి నాగేశ్వరరావు, యడ్ల విజయ్, కీతా మల్లికార్జున్, గుండా శ్రీనివాస్, కీత సుధాకర్, శ్రీను, అమర్‌గౌడ్, త్రిపురమల్ల అంజయ్య, సీహెచ్.సత్యనారాయణ, రాంబాబు, మోహన్, లక్ష్మీనారాయణ, సతీష్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఐక్యంగా సంఘాన్ని బలోపేతం చేసుకుందాం


ఎల్‌ఐసీ జెండా ఆవిష్కరిస్తున్న అధ్యక్షుడు మోహన్‌రెడ్డి

కోదాడరూరల్ : ఎల్‌ఐసీ ఏజెంట్లు అందరం ఐక్యంగా ఉంటూ సంఘాన్ని బలోపేతం చేసుకుందామని కోదాడ ఎల్‌ఐసీ అసోసియేషన్ అధ్యక్షుడు కంజుల మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలో ఆల్ ఇండియా లియాఫీ 60వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించి మాట్లాడారు. గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్యదర్శి వి.మల్లేష్, కోశాధికారి సోందుమియా, వెంకటాద్రి, కాంతారావు, రమణారెడ్డి, శేషగిరిరావు, వెంకటేశ్వర్లు, ఖలీల్, వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవం

మునగాల : మండలంలోని కొక్కిరేణిలో కుల వివక్షత వ్యతిరేక పోరాట కమిటీ (కేవీపీఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం జిల్లా ఉపాధ్యక్షుడు నందిగామ సైదులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో దళిత యువజన సంఘాల నాయకులు రావులపెంట బ్రహ్మం, వట్టిపు చినసైదులు, బాబు, పవన్, శ్రీకాంత్, శ్రీను, పాషా పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలి

మునగాల : గ్రామ పంచాయతీలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి, తహసీల్దార్ వి.ఆంజనేయులు సూచించారు. బుధవారం మునగాల గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. గ్రామంలో చేపట్టాల్సిన ఉపాధి హామీ పనులపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించాలని కోరారు. పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధి ఏపీఓ శైలజ, అధికారులు పాల్గొన్నారు.

జాబ్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలి

నేరేడుచర్ల (గరిడేపల్లి) : ఉపాధి హామీ పథకం నూతన జాబ్ కార్డుల కోసం గ్రామ పంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ ఆర్. సరోజ, ఏపీఓ ఆర్ సురేష్ కోరారు. బుధవారం గాంధీ జయంతి సందర్భంగా గరిడేపల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉపాధి హామీ పథకంపై నిర్వహించిన ప్రత్యేక గ్రామ సభలో ఆయన మాట్లాడారు. ఇంకుడు గుంతలు, పశువుల షెడ్లు నిర్మాణానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్ మేకపోతుల సరిత, సిబ్బంది నర్సిరెడ్డి, సతీష్, రావుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

100 కేజీల బెల్లం, 3 లీటర్ల సారా పట్టివేత

హుజూర్‌నగర్: సారా తయారీకి ఉపయోగించే బెల్లంతో పాటు సారా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఎక్సైజ్ పోలీసులు పట్టుకుని వారి నుంచి 100 కిలోల బెల్లం, 2 ద్విచక్ర వాహనాలు, 3 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ నాగార్జునరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గరిడేపల్లి మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన దుగ్గి శ్రీనివాస్ బైక్‌పై 3 లీటర్ల సారా, 50 కేజీల బెల్లం తరలిస్తుండగా పక్కా సమాచారం మేరకు కాల్వపల్లి వద్ద ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. అదేవిధంగా హుజూర్‌నగర్‌కు చెందిన షేక్ అబ్దుల్లా బైక్‌పై 50కేజీల బెల్లం తరలిస్తుండగా రాయనిగూడెం గ్రామ శివారులో పట్టుకున్నారు. పట్టుబడిన బెల్లం, సారాతో పాటు రెండు ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్‌ఐ వెన్నెల, సిబ్బంది నాగయ్య, నాగరాజు, రవికుమార్, బాలు పాల్గొన్నారు.

నేరేడుచర్లలో అన్నదానం

నేరేడుచర్ల : మహాలయ అమావాస్య సందర్భంగా నేరేడుచర్లలోని ప్రధాన కూడలిలో వాసవీ, వనితా క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సోమప్ప ఆలయం మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌రావు, రాచకొండ రవికుమార్, గుండా సత్యనారాయణ, రవి, శ్రీనివాస్‌రావు, రమేష్, చంద్రకళ, లక్ష్మీనారాయణ, లక్ష్మీప్రసన్న, అశోక్, కవిత, శ్రీనివాస్, జ్యోతి, నటరాజ్ ఉన్నారు.

ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ వేడుకలను బుధవారం కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు, యువతులు తీరొక్క పూలు సేకరించి బతుకమ్మలను పేర్చి ఆలయాలు, కూడళ్లలో ఒకచోట చేర్చి ఆడి పాడారు. అనంతరం చెరువులు, కాలువల్లో నిమజ్జనం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్


హుజూర్‌నగర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


మోతె : బతుకమ్మతో యువతి


నేరేడుచర్ల (గరిడేపల్లి) : గరిడేపల్లిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


నేరేడుచర్ల : శివాలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


మోతెలో బతుకమ్మలతో మహిళలు


చిలుకూరులో..


హుజూర్‌నగర్‌రూరల్ : బూరుగడ్డ మాచవరంలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు


హుజూర్‌నగర్ : చింతలపాలెంలో బతుకమ్మ వేడుకల్లో మహిళలు


నేరేడుచర్ల (గరిడేపల్లి) : కీతవారిగూడెంలో సన్‌రైజ్ పాఠశాలలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు సర్వం సిద్ధం

మునగాల : మండల కేంద్రంలోని శ్రీవెంకటకనకదుర్గ దేవాలయంలో గురువారం నుంచి తొమ్మిది రోజుల పాటు దేవీ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగా దేవాలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. ఆలయ అర్చకులు కందాళ ప్రశాంతచార్యులు మాట్లాడుతూ.. ఉత్సవాల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

10న బండ్ల పండుగ..

శ్రీవెంకటకనకదుర్గ ఆలయంలో ఈనెల పదవ తేదీన బండ్ల పండుగ నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ దేవరం వెంకటరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం రాత్రి అమ్మవారి విగ్రహంతో పురవీధుల్లో ప్రదర్శన నిర్వహిస్తామని, శుక్రవారం వనభోజన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.


కోదాడ : అమ్మవారి విగ్రహం ఊరేగింపులో కోలాటం వేస్తున్న మహిళలు

కనకదుర్గమ్మ విగ్రహం ఊరేగింపు

కోదాడ : శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా కోదాడ పట్టణ పరిధిలోని నయానగర్‌లో ప్రతిష్ఠించబోయే కనకదుర్గమ్మ అమ్మవారిని బుధవారం నయానగర్ ఉత్సవ కమిటీ సభ్యులు మేళతాళాలతో ఊరేగింపుగా మండపానికి తీసుకొచ్చారు.

హింసామార్గాన్ని విడనాడాలి : జడ్జి

హుజూర్‌నగర్ : హింసామార్గాన్ని ఎంచుకోవడం సమాజానికి ఏ మాత్రం శ్రేయస్కరం కాదని, హింసామార్గాన్ని విడనాడాలని హుజూర్‌నగర్ సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్ అన్నారు. బుధవారం గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలోని సబ్ జైల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఖైదీలను ఉద్దేశించి మాట్లాడారు. జైలును శిక్షాగారంగా భావించకూడదని, దానిని సంస్కరణల వేదికలుగా భావించాలన్నారు. జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ.. గాంధీజీ సత్యాగ్రహం చేసి స్వాతంత్ర్య ఉద్యమకారులను ఒక్క తాటి పైకి తీసుకువచ్చాడని అన్నారు. అనంతరం న్యాయమూర్తులు ఖైదీలకు పండ్లు పంపిణీ చేశారు. తదనంతరం స్థానిక కోర్టు ఆవరణలో స్వచ్ఛ భారత్ నిర్వహించారు. సీనియర్ న్యాయవాది కాల్వ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సబ్ జైల్ సూపరింటెండెంట్ మంగ్తా నాయక్, సీఐ చరమందరాజు, ఎస్‌ఐ ముత్తయ్య, ఏజీపీ బానోతు సురేష్‌కుమార్, న్యాయవాదులు నాగేశ్ రాథోడ్, శంకర్ నాయక్, సంధ్య, జైలు, కోర్టు, న్యాయ సేవ అధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్

జీపీ సిబ్బందికి సన్మానం

చిలుకూరు : చిలుకూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గిరిబాబు, గ్రామ కార్యదర్శి షరీఫ్‌వుద్దీన్, బిల్ కలెక్టర్ ధర్మయ్యగౌడ్, నాయకులు పాల్గొన్నారు.


సిబ్బందిని సన్మానిస్తున్న అధికారులు

మాధవరం వాసికి డాక్టరేట్


డాక్టరేట్ పట్టాతో రఘునాథరెడ్డి

మునగాల: మండలంలోని మాధవరం గ్రామానికి చెందిన ఎలక రఘునాథరెడ్డి మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో గల మానస సరోవర యూనివర్సిటీ నుంచి మంగళవారం డాక్టరేట్ అందుకున్నారు. 'మెథొడోలాజికల్ స్టడీ ఇన్ కరెక్షన్ బిట్వీన్ మెంటల్ హెల్త్ అండ్ ఎమోషనల్ ఇంటిలిజెన్స్' అనే అంశంపై యూనివర్సిటీ ప్రొఫెసర్ డా. రాజ్‌కిశోర్ పాఠక్ ఆధ్వర్యంలో తాను చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ అందుకున్నట్లు బుధవారం రఘునాథరెడ్డి పేర్కొన్నారు.

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి పరామర్శ


మునగాల : పురుషోత్తంరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

మునగాల : మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తండ్రి పురుషోత్తంరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం మునగాల మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్‌లో ఉత్తమ్‌ను పరామర్శించారు. పురుషోత్తంరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి, కాంగ్రెస్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, కొలిశెట్టి బుచ్చిపాపయ్య, వేనేపల్లి వీరబాబు, చింతకాయల ఉపేందర్, ఈదారావు, గిరి, రామాంజి, శ్రీను, మట్టయ్యయాదవ్, గోపి, గోవర్ధన్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల (గరిడేపల్లి) : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డిని హైదరాబాద్‌లోని వారి నివాసంలో కాంగ్రెస్ గరిడేపల్లి మండల నాయకులు బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ తండ్రి నలమాద పురుషోత్తంరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కటకం రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూలగుండ్ల సీతారాంరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బచ్చలకూరి కృష్ణప్రసాద్, మేకల మల్లారెడ్డి, రాంబాబు, అఫ్రిది, తేజగౌడ్, యోహాన్ పాల్గొన్నారు.

కూలీలందరికీ పనులు కల్పిస్తాం

చిలుకూరు : గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలందరికీ పనులు కల్పిస్తామని బేతవోలు గ్రామ ప్రత్యేక అధికారి, డిప్యూటీ తహసీల్దార్ కరుణశ్రీ అన్నారు. బుధవారం మండల వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఉపాధి హామీ పనులపై గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా బేతవోలులో జరిగిన గ్రామ సభలో కరుణశ్రీ మాట్లాడారు. చిలుకూరులో జరిగిన గ్రామ సభలో గ్రామంలో అన్ని గ్రూప్‌లకు పనులు కల్పించాలని, విద్యుత్‌కోతతో ఇబ్బందులు పడుతున్నామని సంబంధిత అధికారులతో పలువురు గ్రామస్తులు వాగ్వాదానికి దిగారు. దీంతో ఎంపీడీఓ గిరిబాబు జోక్యం చేసుకొని త్వరలో గ్రామంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి సమస్య పరిష్కరిస్తామని వారికి సర్ది చెప్పారు. ఆయా కార్యక్రమాల్లో గ్రామ కార్యదర్శి సత్యనారాయణ, ఈసీ రవి, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు గుర్తించాలి

మోతె : మండల వ్యాప్తంగా ఉపాధి హామీ పనులు గుర్తించాలని మండల అభివృద్ధి అధికారి ఆంజనేయులు అన్నారు. బుధవారం మండలంలోని నామవరంలో జరిగిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. ఏపీఓ నగేష్, ఈసీ, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, రైతులు పాల్గొన్నారు.

యువత మహాత్మాగాంధీ మార్గంలో పయనించాలి


హుజూర్‌నగర్ : మహాత్మా గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న, తదితరులు


కోదాడరూరల్ : ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నివాళులర్పిస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ : యువత గాంధీ మార్గంలో పయనించాలని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ అన్నారు. బుధవారం పట్టణంలో రైస్ మిల్ డ్రైవర్స్, వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురువయ్య, చింతకాయల రాము, రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు సలిగంటి జానయ్య, సుబ్బారావు, కోటేశ్వరరావు, నాగరాజు, బాలకృష్ణ, శ్రీను, లింగయ్య పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో..

హుజూర్‌నగర్ మున్సిపల్ కార్యాలయంలో బుధవారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ పాలక మండలి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో..

హుజూర్‌నగర్‌లోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి మాజీ జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. బీఆర్‌ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరావు, రత్నశ్రీ, పుష్ప, సైదా, లాలు ఉన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..

హుజూర్‌నగర్‌లో బుధవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక కన్యకాపరమేశ్వరి భవన్‌లో గాంధీజీ చిత్రపటానికి, గాంధీ పార్క్ సెంటర్‌లో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గుండా రమేష్, కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు, సంఘం నాయకులు వి.నరసింహారావు, వి.మట్టయ్య, పి.శ్రీనివాస్, బి.రామారావు, అశోక్, శ్రీనివాస్, శేఖర్, సత్యనారాయణ, ఆనంతరాములు, దయాకర్, సుజాత, వెంకటలక్ష్మి, రామనరేష్ పాల్గొన్నారు.

కోదాడరూరల్ : కోదాడ పట్టణం, మండలంలోని గ్రామాల్లో మహాత్మాగాంధీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పీసీసీ సభ్యుడు సీహెచ్.లక్ష్మీనారాయణరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, వంగవీటి రామారావు, కందుల కోటేశ్వరరావు, పారా సీతయ్య, బాల్‌రెడ్డి, కౌన్సిలర్‌లు ఉన్నారు.

ఎంపీడీఓ కార్యాలయంలో..

ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ రాంచందర్‌రావు.. గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీఓ పాండురంగన్న, పీఆర్ ఏఈ రాము, సిబ్బంది ఉన్నారు.

గణపవరంలో..

మండలంలోని గణపవరంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఇర్ల సీతారాంరెడ్డి, సింగారెడ్డి సుమన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, నాగప్రసాద్, సత్యం, కోటయ్య తదితరులు ఉన్నారు.

బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో..

పట్టణంలో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. గాంధీ పార్క్‌లో గల గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎస్‌కె.నయీం, పైడిమర్రి సత్యబాబు, మేదర లలిత, కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

మఠంపల్లి : మండలంలో బుధవారం జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించి ఉపాధి పనులపై తీర్మానాలను ఆమోదించారు. ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ ప్రవీణ్, ఏ పీఓ ఉమాదేవి, కార్యదర్శులు లక్ష్మణ్‌నాయక్, రాజా, వెంకటేశ్వర్లు, విజయ, చంద్రశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

నడిగూడెం : మండలంలో బుధవారం గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎస్‌డీ.ఇమామ్, ఎస్‌ఐ జి.అజయ్‌కుమార్, ఆర్‌ఐ గోపాలకృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య సంఘం నాయకుడు చిల్లంచర్ల సత్యనారాయణ, గజ్జి అప్పారావు, ఉపేందర్, గడ్డం మల్లేష్, దున్నా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల (గరిడేపల్లి) : మండల వ్యాప్తంగా బుధవారం గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. గరిడేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి ఎంపీడీఓ సరోజ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీఓ మౌలానా, ఏపీఓ ఆర్ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి

నేరేడుచర్ల (గరిడేపల్లి) : గాంధీ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని గ్రేటర్ వాసవీ క్లబ్ అధ్యక్షుడు గెల్లి సతీష్‌కుమార్ అన్నారు. బుధవారం గరిడేపల్లి మండల కేంద్రంలో గ్రేటర్ వాసవీ, వనితా క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పండ్లు పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాథ్, సుధా బ్యాంక్ మేనేజర్, వాసవి క్లబ్ సెక్రటరీ ఇలింద్ర సురేష్, కోశాధికారి ఈగ వెంకటేశ్వర్లు, ముచ్చర్ల గోపాలకృష్ణ, లక్ష్మణ్, వీరప్రసాద్, శంకర్, ప్రసాద్ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో..

నేరడుచర్ల : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మహాత్మాగాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పారిశుద్ధ్య సిబ్బందికి దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ అలక సరిత, కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి, కౌన్సిలర్లు రణపంగ నాగయ్య, తాళ్లూరి సాయిరాం, లలిత సిబ్బంది ఉన్నారు.

వాసవీ, వనితా క్లబ్ ఆధ్వర్యంలో..

పట్టణంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలను బుధవారం వాసవీ, వనితా క్లబ్‌లు, పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో వేర్వేరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వాసవీ, వనితా క్లబ్ అధ్యక్షుడు గెల్లి లక్ష్మీనారాయణ, లక్ష్మీప్రసన్న, చిలకరి రామస్వామి, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు యడవల్లి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శులు జూలూరి అశోక్, చెరుకు కవిత, తాళ్లూరి


నడిగూడెంలో పాల్గొన్న వివిధ సంఘాలు, పార్టీల నాయకులు

శ్రీనివాస్, జ్యోతి, శ్రీనివాస్, నటరాజ్, గోపాలకృష్ణ, ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు ఉన్నారు.

గాంధీ విగ్రహానికి పాలాభిషేకం

నేరేడుచర్ల : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో నిరాదరణకు గురైై పిచ్చిమొక్కల నడుమ ఉన్న గాంధీ విగ్రహానికి బీఆర్‌ఎస్ అసెంబ్లీ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. కోదాడ– జడ్చర్ల జాతీయ రహదారి రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డుపై ఉన్న గాంధీ విగ్రహాన్ని తొలగించారని పనులు పూర్తయినా విగ్రహం ఏర్పాటుపై అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి పెట్టడం లేదని అన్నారు. కార్యక్రమంలో నాయకులు జిలకర రామస్వామి, కర్రీ సతీష్‌రెడ్డి, జింకల భాస్కర్, ఇంతియాజ్, ఎమ్మార్పీఎస్ నాయకులు చంద్రయ్య తదితరులు ఉన్నారు.

పాలకవీడు : మండలంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో గల గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్, ఎన్‌వీ.సుబ్బారావు, మాళోతు మోతీలాల్, జితేందర్‌రెడ్డి, సుబ్బుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మోతె : మండల కేంద్రంలోని తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పోలీస్ స్టేషన్‌తో పాటు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో బుధవారం మహాత్మాగాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహం, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో ఎంపీడీఓ ఆంజనేయులు, తహసీల్దార్ సంఘమిత్ర, పీహెచ్‌సీ డాక్టర్ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి తిరుపతి, ఫీల్డ్ అసిస్టెంట్ మామిడి లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలను సూపరింటెండెంట్ జోగు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

మునగాల : మండలంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీ పార్క్, ఎంపీడీఓ కార్యాలయంలో


నేరేడుచర్ల : గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్ పర్సన్


హుజూర్‌నగర్‌రూరల్ : మండల పరిషత్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న అధికారులు, సిబ్బంది

వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో వాసవీ క్లబ్ జిల్లా గవర్నర్ వంగవేటి వెంకటగురుమూర్తి పాల్గొని గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. మానవ వనరుల కేంద్రంలో ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. కలకోవలో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో వాసవీ క్లబ్ అధ్యక్షుడు కాపర్తి మణికంఠకుమార్, ఆర్యవైశ్య పెద్దలు పెనుగొండ దుర్గాప్రసాద్, వాసా శ్రీనివాసరావు, ప్రభాకర్, మంగేష్, నాగేశ్వరరావు, సంతోష్, ప్రవీణ్ , ఉపాధ్యాయులు యర్రా అంజన్‌రెడ్డి, శ్రీనివాసులు, ప్రసాద్, బీఆర్‌ఎస్ నాయకులు చినవెంకన్న, లక్ష్మీనారాయణ, సత్యనారాయణ, శ్రీనివాస్, లింగయ్య పాల్గొన్నారు.

చిలుకూరు : మండల కేంద్రంలోని మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయం, బాపూజీ శాఖా గ్రంథాలయం, మండలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో బుధవారం జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటం, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ గిరిబాబు, డిప్యూటీ తహసీల్దార్ కరుణశ్రీ, గ్రంథాలయం చైర్మన్ గరిణె శేషగిరిరావు, మాజీ చైర్మన్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

అనంతగిరి : మహాత్మాగాంధీ జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాసరెడ్డి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గుర్రం పుల్లారెడ్డి, భారత్, బాబునాయక్, గుర్రం వెంకటరెడ్డి, కొండపల్లి వాసు, దేశ్ కొండయ్య, వెంపటి వెంకటేశ్వర్లు, ముదిరాజ్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


చిలుకూరు : బాపూజీ శాఖా గ్రంథాలయంలో నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ, చైర్మన్, నాయకులు


మఠంపల్లి : గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ, తదితరులు


మునగాల : గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న తహసీల్దార్ ఆంజనేయులు, సిబ్బంది


నేరేడుచర్ల (గరిడేపల్లి) : గరిడేపల్లిలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ సరోజ